క్లుప్తంగా

ప్రశాంతంగా పరీక్ష



ఉరవకొండలో పరీక్షకు హాజరైన విద్యార్థులు

ఉరవకొండ: పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశానికి ఆదివారం అర్హత పరీక్ష నిర్వహించారు. 836 మందికిగాను 756 మంది పరీక్షకు హాజరయ్యారని ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. ఇంటర్‌లో ప్రవేశానికి 396 మంది దరఖాస్తు చేసుకొని, 347 మంది హాజరయ్యారని అబ్జర్వర్ నారాయణ తెలిపారు.

బ్రహ్మసముద్రం : మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల 5వ తరగతి ప్రవేశ పరీక్ష 607 మందికి గాను 546 మంది హాజరయ్యారు. ఇంటర్మీడియెట్‌లో ప్రవేశానికి 355 మంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ సత్య వతమ్మ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ఎంఈఓ ఓబు శపతి , అబ్జర్వర్ ఆదినారాయణ పర్యవేక్షించారు.

ఆర్థికంగా బలోపేతం కావాలి



మాట్లాడుతున్న రాష్ట్ర కోశాధికారి సావిత్రి

కూడేరు: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, ఆర్థికంగా బలోపేతం కావాలని సీపీఎం మహిళా సంఘం రాష్ట్ర కోశాధికారి సావిత్రి పిలుపునిచ్చారు. ఆదివారం కేజీబీవీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు. ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంలోని సమాన హక్కులు కల్పించి, మహిళలను గౌరవించాలన్నారు. సంఘం జిల్లా కోశాధికారి రాజేశ్వరి, మండల కార్యదర్శి చిదంబరమ్మ, వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

వజ్రకరూరు: మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం గుంతకల్లు డీఎస్పీ శివభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో పోలీసులు, కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలతోపాటు పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మండల కేంద్రంలో కవాతు నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి మెయిన్ రోడ్డుమీదుగా కవాతు నిర్వహించారు. ఏఎస్ఐ వెంకటనారాయణ, హెడ్‌కానిస్టేబుల్ రమేష్, వజ్ర కరూరు పోలీసులు పాల్గొన్నారు.

ఇంటింటా ఎన్నికల ప్రచారం



ఉరవకొండలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఉరవకొండ: పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, మరోసారి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. పట్టణంలోని మైనార్టీ విభాగం కన్వీనర్ పామిడి జాకీర్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు కూడా ప్రచారం చేశారు. నాయకులు శంకరయ్య, గంగాధర్, జయరాములు, లాలుస్వామి, యన్నప్ప, విక్కీ, రాజులు పాల్గొన్నారు.


కూటమికి ఓటమి తప్పదు

ఉరవకొండ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఒంటరిగా ఎదుర్కొనే దమ్ములేక బీజేపీతో టీడీపీ, జనసేన జత కట్టాయని, ఎన్నిపార్టీలు జత కట్టినా ఆపార్టీలకు ఓటమి తప్పదని మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకులు వడ్లసలీం అన్నారు. ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మైనార్టీలను అణిచివేతే ధ్యేయంగా మతతత్వ బీజేపీ పాలన సాగిస్తోందన్నారు. మైనార్టీలపై అనేక దాడులకు పాల్పడితూ వారిని హింసిస్తోందన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో మైనార్టీలు మొత్తం ఏకమై బీజేపీ కూటమిని చిత్తుగా ఓడించేందుకు సిద్ధం కావాలన్నారు.

హుండీ ఆదాయం రూ.3.82 లక్షలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని షిర్డీసాయిబాబా ఆలయంలో ఆదివారం హుండీ కానుకలను లెక్కించారు. ఏడు నెలల కాలంలో భక్తుల నుంచి వచ్చిన కానుకలను లెక్కించగా, రూ.3.82 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎస్ఎల్‌వీ రాధాకృష్ణ తెలిపారు. ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు బండి కిష్టప్ప, ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, కోశాధికారి గెల్లి లక్ష్మణమూర్తి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వైభవంగా వసంతోత్సవం



అలంకరణలో రామలింగేశ్వరస్వామి,దుర్గాదేవి

వజ్రకరూరు: జరుట్లరాంపురంలో జరుట్ల రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం వసంతోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలతో పాటు రుద్రాభిషేకం , మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం నిర్వ హించారు. ఈఓ అంగడాల కృష్ణయ్య, ఆలయ సిబ్బంది లాలేష్, లోకేష్ పాల్గొన్నారు.

మహిళలే మహారాణులు

మహిళలు అబలలు కాదు.. సబలలు అని నిరూపించుకుంటున్నారు.. టీడీపీ హయాంలో మహిళలను చంద్రబాబు చిన్నచూపు చూస్తే.. మహిళలే సమాజానికి మార్గదర్శకులు అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలంగా నమ్మారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ప్రతి పథకాన్నీ మహిళామణుల పేరిట అమలు చేస్తున్నారు.

- మహిళలను లక్షాధికారులను చేయడమే సీఎం జగన్ ధ్యేయం
- అన్నింటా మహిళలకు ప్రథమ ప్రాధాన్యత
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రెట్టింపు స్థాయిలో రుణాలు
- గ్రామైక్య సంఘాల ద్వారా ఆర్థికాభివృద్ధి



సమావేశమైన మహిళలు (ఫైల్)

గుమ్మఘట్ట: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో మొత్తం 10,280 మహిళా స్వయం సహాయక పొదుపు సంఘాలు ఉన్నాయి. ఇందులో 65,378 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రభుత్వం మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించింది. ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలిచిన మహిళలను ఆదుకోవాలని సీఎం జగన్ నిత్యం పరితపిస్తున్నారు.

గతంలో మహిళలను ముంచిన బాబు..

గత 2014 ఎన్నికల్లో డ్వాక్రా మహిళ సంఘాలకు ఉన్న బ్యాంకు రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబు.. అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విస్మరించారు. మహిళలను చిన్న చూసి రుణమాఫీ చేయకుండా మోసం చేశారు. త్వరలో ఎన్నికలు జరగనుండడంతో టీడీపీ నాయకులు మరోసారి మహిళలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారు.

నియోజకవర్గం	2014లో మహిళలకు ఇచ్చిన రుణాలు	2024లో మహిళలకు ఇచ్చిన రుణాలు
రాయదుర్గం	రూ. 6.3 కోట్లు	రూ.15.2 కోట్లు
కళ్యాణదుర్గం	రూ. 5.9 కోట్లు	రూ.15.0 కోట్లు
ఉరవకొండ	రూ. 7.6 కోట్లు	రూ.20.9 కోట్లు
మొత్తం	రూ. 19.8 కోట్లు	రూ. 51.2 కోట్లు

బ్యాంకు రుణాలు మాఫీ



గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారు. ఏటా రుణమాఫీని చేసి తన నిజాయతీ చాటుకున్నారు. 2019 ఎన్నికల ముందు బ్యాంకులో రుణం తీసుకున్నాం. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రూ.12,188 చొప్పున నాలుగు విడతల్లో ఖాతాల్లో నగదు జమచేశారు.

– రోజా, తాళ్లకెర గ్రామం, జ్యోతి మహిళా సంఘం సభ్యురాలు

రెట్టింపు స్థాయిలో రుణం మంజూరు



టీడీపీ హయాంలో మహిళా సంఘాల పేరిట ఉన్న రుణాలు మాఫీ చేస్తామని మోసం చేశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. సంక్షేమ పథకాలను మహిళల పేరిట మంజూరు చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాక ముందు రూ. 3 లక్షలు బ్యాంకులో రుణం తీసుకుంటే, ప్రస్తుతం రూ.8 లక్షల వరకు రుణం ఇచ్చారు.

– ధనలక్ష్మి, కలుగోడు గ్రామం, బీబీ మహిళా సంఘం

వైఎస్సార్‌సీపీని గెలిపించండి



వేపులపర్తిలో ప్రచారం చేస్తున్న చందనశివాజీ

బ్రహ్మసముద్రం : రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకురాలు చందనా శివాజీ అన్నారు. ఆదివారం బ్రహ్మసముద్రం మండలంలోని వేపులపర్తి , గుండిగానీపల్లి గ్రామాల్లోని ఎస్సీ కాలనీలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రంగప్ప , ఎంపీటీసీ బసప్ప , నాయకులు మంజునాథ, శరణప్ప, ఏసేపు, ప్రసాద్, ఎల్లప్ప, డీలర వన్నూర్ స్వామి, దేవదాసు, జానీ, వన్నూరుస్వామి, ఆనంద్, ధనుంజయ, ఆర్డీటీ టీచర్ అంజనేయులు, దేవపుత్ర పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమం

కళ్యాణదుర్గం: గడప గడపకూ వైఎస్సార్‌సీపీ సంక్షేమ పథకాలను వివరిస్తూ మరోసారి పార్టీని ఆశీర్వదించాలని సర్పంచు సుగుణ కోరారు. ఆదివారం నారాయణపురం గ్రామంలో పార్టీ అధికార ప్రతినిధి వెంకటేశులుతో కలిసి సర్పంచు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. అనంతరం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిపై కరపత్రాలను ప్రజలకు అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యం





చేయూత మెగా చెక్కును మహిళలకు అందిస్తున్న విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ, చేయూత సభకు హాజరైన మహిళలు

- సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి, మాజీ మంత్రి శంకరనారాయణ

బెళుగుప్ప: మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఉరవకొండ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శంకరనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని శీర్పి గ్రామంలో నాల్గో విడత వైఎస్సార్ చేయూత సభ నిర్వహించారు. ముందుగా గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో శంకరనారాయణ మాట్లాడుతూ పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకొని ఎన్నికల మేనిఫెస్టోని రూపొందించారన్నారు. ఇచ్చిన హామీల్లో 99 శాతం పూర్తి చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. చంద్రబాబు హయాంలో డ్వాక్రా రుణమాఫీ అని చెప్పి, మహిళల సంఘాలను నిర్వీర్యం చేశారన్నారు. మండలంలో 2,365 మంది లబ్ధిదారులకు నాల్గో విడత ద్వారా రూ.4.4 కోట్ల మెగా చెక్కు అందించారు. అనంతరం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీసీ వీరన్న, వైస్ ఎంపీపీ పుష్పావతి, మండల అధ్యక్షులు మచ్చన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, నాయకులు త్రిలోక్‌రెడ్డి, అశోక్, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సహకార సంఘాల అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, ఎంపీడీఓ సుబ్బారాజు, వైకేపీ ఏపీ రాధారాణి, ఏపీఎం ఆంజనేయులు, గోపాల్, బాబు, తాతాప్ప, శంకర్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే దళితుల సంక్షేమం

బెళుగుప్ప: దళితుల సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని దుద్దేకుంట పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీలో 120 మంది దళితులకు ప్రభుత్వం ఇంటి పట్టాలు మంజూరు చేసింది. ఆదివారం ఇంటిపట్టాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బరాజు, గ్రామ సర్పంచు రత్నమ్మ, ఎంపీపీ పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, నాయకులు త్రిలోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రిస్వామి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ హనుమంతరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో ఇంటింటికీ మన విశ్వన్న

బెళుగుప్ప: మండలంలోని గంగవరం గ్రామంలో సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి ఆదివారం నిర్వహించిన గడప గడపకూ మన విశ్వన్న ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ ఇచ్చి, ఫ్యాన్ గుర్తుకు వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా ప్రచార రథం ఎక్కి రోడ్ షో చేశారు. కార్యక్రమంలోసర్పంచ్ రోజా, ఎంపీపీ పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, మండల అధ్యక్షుడు మచ్చన్న, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, నాయకులు త్రిలోక్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రసాద్, ఉప సర్పంచ్ లక్ష్మినారాయణ, గ్రామనాయకులు పార్టీ ఉపకన్వీనర్ దేవనాథ్‌రెడ్డి, కరుణాకర్, జలీల్, నబిరసూల్, రవి, నరసింహప్ప, రామాంజనేయులు, సునీల్, శివప్ప, రాము, చిన్నా, వీరా, హనమంతరాయుడు, సూరప్ప, గంగన్న, ఎర్రిస్వామి పాల్గొన్నారు.



గంగవరంలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



దుద్దేకుంటలో ఇంటి పట్టాలు అందిస్తున్న విశ్వేశ్వరరెడ్డి

జగనన్నతోనే గ్రామ స్వరాజ్య స్థాపన



ఎంపీ తలారి రంగయ్యను కలిసిన ఎరడి కెర వైఎస్సార్‌సీపీ నాయకులు



యాటకల్లులో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎంపీ తలారి రంగయ్య

- ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త రంగయ్య

శెట్టూరు: గ్రామస్వరాజ్య స్థాపన సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమని ఎంపీ తలారి రంగయ్య అన్నారు. ఆదివారం మండలంలోని తిప్పనపల్లిలో గ్రామ సచివాలయం, ఆర్‌బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, పెరుగు పాళ్యం, యాటకల్లు గ్రామాల్లో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ప్రారంభించారు. జెడ్పీటీసీ మంజునాథ, డీఈ రాజన్న, ఎంపీడీఓ నరసింహమూర్తి, డాక్టర్ తరుణ సాయి, కన్వీనర్ శివన్న యాదవ్, మాజీ మండల కన్వీనర్ సోమనాథరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ తిమ్మరాజు, సర్పంచ్ గంగన్న, ఈరన్న, పాలయ్యతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఎంపీ రంగయ్య మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో నియోజకవర్గం అభివృద్ధికి రూ. 4,177 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. గత ఏ ప్రభుత్వాలూ, ఏ నాయకుడు చేయలేని సంక్షేమం, అభివృద్ధి జగనన్న చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మాజీ ఎంపీపీ రామభీమప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు ఎర్రిస్వామి, నాయకులు హరినాథ రెడ్డి, రామకృష్ణ, ముత్యాలు, బొమ్మజ్జి రమేష్, తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, శ్యామ్, సంధ్యారాణి, సర్పంచ్‌లు నాగరాజు, విరుపాక్షి, వెంకటేశులు, ఎంపీటీసీ బీటీ ప్రకాష్, నాగమణి, మల్లేష్, నాయకులు ఈరన్న, సిద్ధన్న, మల్లికార్జున, వీరాంజనేయులు, రామదాసు, సుధాకర్, రంఘనాథ, రామంజి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు హామీ

బ్రహ్మసముద్రం : మండలంలోని ఎరడికెరలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎంపీ తలారి రంగయ్యను కోరారు. త్వరలోనే సొంత ఖర్చులతో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. సర్పంచ్ అంజనమ్మ , ఉప సర్పంచ్ తిప్పేస్వామి , వైఎస్సార్‌సీపీ నాయకులు ఎర్రిస్వామి , నజీర్ , ఎల్లప్ప, కార్యకర్తలు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కళ్యాణదుర్గం: మండలంలోని బోరంపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ గృహ సారథి నింగప్పగారి మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురంలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీ తలారి రంగయ్య ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఎంపీ ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, స్థానిక నాయకులు సోమశేఖర్‌రెడ్డి, కృష్టారెడ్డి, అంజినరెడ్డి, రామాంజనేయులు, శంకరయ్య పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు ఎంపీ సాయం

శెట్టూరు: మండలంలోని బచ్చేహళ్లిలో ప్రమాదవశాత్తూ అగ్నిగుండలోపడి గాయాలపాలైన వారికి ఎంపీ తలారి రంగయ్య ఆర్థిక సాయం అందించారు. పీర్ల పండుగలో గ్రామానికి చెందిన బోయ భీమలింగ, బంగారు శ్రీనివాసులు అనే వ్యక్తులు అగ్ని గుండలో పడి గాయాలపాలయ్యారు. చికిత్స పొంది, ఇంటివద్ద ఉన్న వారిని ఆదివారం ఎంపీ పరామర్శించారు. వారికి చెరో రూ.20వేలు చొప్పున ఆర్థిక సహాయం ఎంపీ అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంజునాథ, మాజీ మండల కన్వీనర్ సోమనాథరెడ్డి, కన్వీనర్, జేసీఎస్ కన్వీనర్ శివన్న యాదవ్, తిమ్మరాజు, ఎంపీటీసీ నరసింహులు, నాయకులు ముత్యాలు, రాజశేఖర్, అనంతరెడ్డి, బొమ్మజ్జి రమేష్, రామకృష్ణ, సుధాకర్, టైలర్ వన్నూరుస్వామి, లింగమయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడికి నివాళి

శెట్టూరు: మండలంలోని తిప్పనపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గొల్ల ఈరన్న (అలియాస్ గౌడప్ప) (50) మృతదేహానికి ఎంపీ తలారి రంగయ్య నివాళులర్పించారు. ఆదివారం మృతిడి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంజునాథ, కన్వీనర్లు శివన్న యాదవ్, సోమనాథ రెడ్డి, తిమ్మరాజు, సర్పంచ్‌లు గంగన్న, పాలయ్య, నాగరాజు, వెంటేశులు, ఎంపీటీసీ బీటీ ప్రకాష్, నాయకులు సిద్దన్న, ఈరన్న, గొల్ల ఈరన్న, మల్లేషప్ప, మల్లెప్ప, దొడ్డయ్య, లింగమయ్య, సంధ్యారాణి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా.. 'మళ్లీ జగనన్నే సీఎం' మాట

- సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి



సంక్షేమ బ్రోచర్ అందిస్తున్న మెట్టుగోవిందరెడ్డి

రాయదుర్గంటౌన్: వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత పార్టీలకతీతంగా పారదర్శకంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయి.. త్వరలో సార్వత్రికలు జరగనుండడంతో ఏ ఇంటికెళ్లినా ప్రతి నోటా మళ్లీ జగనన్నే సీఎం అనే మాట వినిపిస్తోందని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 22వ వార్డులో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వార్డు కౌన్సిలర్ పెద్ద వన్నూరుస్వామి, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు.

రాజకీయ అవకాశవాది చంద్రబాబు:

ప్రజల సంక్షేమం ఏమాత్రం పట్టని పచ్చి రాజకీయ అవకాశవాది చంద్రబాబు అని మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంక్షేమ పాలనలో టీడీపీ ఉనికి కోల్పోతుందని తెలుసుకొని బీజేపీ, జనసేనతో జతకట్టాడన్నారు. అధికారం కోసం ప్రజలను మభ్యపెట్టేందుకు మరోసారి జనంలోకి వస్తున్న టీడీపీని నమ్మొద్దని ప్రజలకు సూచించారు. రాయదుర్గం అభివృద్ధికి మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, షబ్బీర్, ఫక్రుద్దీన్, డిష్ గోవిందు, బండి అజయ్, ప్రతాప్, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు నాగప్ప, నిజాముద్దీన్, గోల్డ్ ఇస్మాయిల్, గంగాధర్ యాదవ్, మల్లికార్జున, కొలిమి ఆనంద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వైఎస్సార్‌సీపీ నాయకుడు మృతి

కణేకల్లు: యర్రగుంటలో ఆదివారం వైఎస్సార్‌సీపీ కార్యకర్త హరిజన హనుమంతు (55) గుండెపోటుతో మృతి చెందాడు. హనుమంతు మృతదేహానికి మెట్టు గోవిందరెడ్డి నివాళులర్పించారు. సర్పంచు వన్నూరమ్మ, మాజీ సర్పంచు పాటిల్ చెన్నకేశవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు హనుమంతు పాల్గొన్నారు.

ప్రజల కలలు సాకారం చేయడమే జగనన్న లక్ష్యం



టి.వీరాపురంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మెట్టు విశ్వనాథ్ రెడ్డి

రాయదుర్గం రూరల్: ప్రజల కలలు సాకారం చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల అని మెట్టు విశ్వనాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆవుల దట్ల, టి.వీరాపురం గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లికార్జున, కొండాపురం, ఉడేగోళం సొసైటీ ప్రెసిడెంట్లు లక్ష్మీరెడ్డి, భీమన్న, మండల కోఆప్షన్ సభ్యులు దిలావర్ బాషా, మాజీ ఎంపీపీ నాగరాజురెడ్డి, సర్పంచులు ఎర్రిస్వామిరెడ్డి, ఓబుళమ్మ, ఎంపీటీసీలు రాజమ్మ, అరుణ్ కుమార్, శివప్ప, ఉప సర్పంచ్ వెంకటేష్ నాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మద్దానేశ్వర బ్రహ్మోత్సవాలు ప్రారంభం



అలంకరణలో మద్దానేశ్వరుడు



రుద్రహోమంలో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి , భక్తులు

రాయదుర్గం రూరల్: మండలంలోని 74 ఉడేగోళం వద్ద వెలసిన మద్దానేశ్వరస్వామి 80వ పశువుల జాతర, బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈనెల 21 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బసవరాజు, ఈఓ నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం 4.30 గంటలకు బ్రహ్మ రథోత్సవం, 20న సాయంత్రం 6.30 గంటలకు ముత్యాల పల్లకీ ఉత్సవం ఉంటుందన్నారు. ఆదివారం ఉదయం 5 గంటలకు అర్చకులు గంగపూజ, నవగ్రహ హోమం, రుద్రహోమం, వాస్తుశాంతి హోమం నిర్వహించారు. రుద్రయాగంలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దరఖాస్తుల ఆహ్వానం

కూడేరు: 2024–25 విద్యా సంవత్సరానికి కేజీబీవీలో 6 నుంచి 11వ తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కూడేరు కేజీబీవీ ప్రత్యేక అధికారిణి ఉమాదేవి ఆదివారం తెలిపారు. ఈ నెల 12 నుంచి ఏప్రిల్ 11 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 18004258599 టోల్ ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఇన్నోవా ఢీకొని ఇద్దరికి గాయాలు

కళ్యాణదుర్గం రూరల్: టీడీపీ నాయకుల ఇన్నోవా వాహనం ఢీకొని ఇద్దరు ద్విచక్రవాహనదారులు గాయపడ్డారు. ఆదివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం సభ కళ్యాణదుర్గంలో నిర్వహించారు. శెట్టూరు మండలం చెర్లోపల్లికి చెందిన చెన్న మల్లారెడ్డి, విరుపాక్షి ద్విచక్ర వాహనంపై కళ్యాణదుర్గానికి వచ్చారు. తిరిగి వెళ్తుండగా కళ్యాణద్గురంలోని టీసర్కిల్ సమీపంలో టీడీపీ నాయకుల కారు వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుంచి ఢీకొని, ఆగకుండా వెళ్లిపోయింది. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

టీడీపీ కార్యకర్తకు గాయాలు

కళ్యాణదుర్గం రూరల్: రోడ్డు ప్రమాదంలో టీడీపీ కార్యకర్త తీవ్రంగా గాయపడ్డాడు. ఆదివారం టీడీపీ నేత నారా లోకేష్ సభ కళ్యాణదుర్గంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఒంటిమిద్దికి చెందిన మచ్చన్న వెళ్లి, తిరిగి వెళ్తుండగా, పట్టణ సమీపంలోని గూబనపల్లి రోడ్డు పెట్రోల్ బంక్ దగ్గర ద్విచక్రవాహనం అదుపుతప్పి, మచ్చన్న గాయపడ్డాడు. స్థానిక సీహెచ్‌సీకి తరలించారు.

నీటి సమస్య పరిష్కరించిన ఎంపీ

కుందుర్పి: మండలంలోని మల్లాపురం, కుందుర్పి, కెంచంపల్లి, ఎనుములదొడ్డి, తెనగల్లు తదితర గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఉందని ఇటీవల ప్రజలు ఎంపీ తలారి రంగయ్య దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీ.. తన సొంత డబ్బులు రూ.20 లక్షలు వెచ్చించి బోరుబావులు తవ్వించారు. బోరుబావుల్లో నీరు సమృద్ధిగా పడింది.

వైభవంగా ఎణ్ణేరంగనాథేశ్వరస్వామి రథోత్సవం



ఎణ్ణే రంగనాథేశ్వరస్వామి రథోత్సవానికి వచ్చిన భక్తులు

బొమ్మనహాళ్: గోవిందవాడలో ఆదివారం సాయంత్రం ఎణ్ణే రంగనాథేశ్వరస్వామి (యన్నప్ప తాత)రథోత్సవం వైభవంగా జరిగింది. స్వామికి పట్టువస్త్రాలు ధరింపచేసి, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6.30 గంటలకు స్వామిని రథంపై కొలువుదీర్చి, ఊరేగింపు నిర్వహించారు. స్వామి రథంపైకి భక్తులు అరటిపండ్లు విసిరి, మొక్కులు తీర్చుకున్నారు. కర్ణాటక , ఆంధ్ర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. రథోత్సవంలో సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి హాజరయ్యారు. రథోత్సవం సందర్భంగా నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు లోకేష్, ఈశ్వరరెడ్డి, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, వెంకటాక్షిపతిరెడ్డి, పయ్యావుల సత్యన్న, ఆంజనేయులు, వెంకటేశులు, వన్నూరుస్వామి, తిప్పేస్వామి, కందేపల్లి రమేష్, లాలుసాబ్, ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, కేశవరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గోవిందవాడ గ్రామ పెద్దలు, ప్రజలుస్వామిని దర్శించుకున్నారు.